TGTEL/26/A0372

మన మహతి న్యూస్

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 41 ఆదివారం, మార్చి 08, 2026 , పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com

# మహిళలకు తెలంగాణ అత్యంత సురక్షిత రాష్ట్రం

- జేఎన్టీయూ ఆడిటోరియంలో 'స్టాండ్ విత్ హర్' కార్యక్రమం
- పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, డీజీపీ శివధర్ రెడ్డి
- మహిళల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని వెల్లడి




**హైదరాబాద్ :** మహిళల ప్రాధాన్యం గుర్తించి కాంగ్రెస్ పార్టీలో పదవులు ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల రక్షణ కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్న సీఎం మనల్ని మనం సవరించుకోవాలని అన్నారు. మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు తీసుకొస్తున్నామని తెలిపారు. సోషల్ మీడియాలో మహిళలను వేధించే ఘటనలు తాజాగా పెరుగుతున్నాయన్న సీఎం వాటిని కట్టడి చేయాలని పిలుపునిచ్చారు. జేఎన్టీయూ ఆడిటోరియంలో 'స్టాండ్ విత్ హర్' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, డీజీపీ శివధర్‌రెడ్డి పాల్గొన్నారు. మహిళలను వేధించడానికి టెక్నాలజీ వాడుతున్నారు : మహిళలు ఆర్థికంగా బలపడాలనే ఆలోచనతోనే మహిళాశక్తి పథకం తీసుకువచ్చామని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలే యజమానులని, తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రభుత్వానికి మహిళలపై సంపూర్ణమైన విశ్వాసం ఉందని అన్నారు. మహిళల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు అంతర్జాతీయ గు ర్తింపు లభిస్తోందని, సమాజంలో మహిళలకు ఇబ్బందులు పెరిగిపోతున్నాయని, మహిళలను వేధించడానికి టెక్నాలజీ వాడుతున్నారని తెలిపారు. మహిళల పేరు మీద రేషన్ కార్డులు ఇచ్చాం : మన కుటుంబ సభ్యులపై జరిగే వేధింపులను ఎలా భావిస్తామో, ఇతర మహిళల విషయంలో కూడా అదే విధంగా స్పందించాలని సీఎం కోరారు. కాలేజీలు, కార్యాలయాలు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, సినిమా హాళ్లు వంటి ప్రదేశాల్లో మహిళల భద్రతకు ప్రాముఖ్యత ఇవ్వాలని, మహిళలపై వేధింపులు జరిగితే నిర్లక్ష్యం చేయడం కూడా ఒక రకంగా నేరమే అని పేర్కొన్నారు. మహిళల పేరు మీద రేషన్ కార్డులు ఇచ్చామని, ఇళ్ల కేటాయింపులు మహిళల పేరుతో వస్తున్నాయని అన్నారు. లక్షలాది మహిళలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని, మహిళలు తయారు చేసే ఉత్పత్తులను ప్రపంచ మార్కెట్‌లో అమ్మే అవకాశం కల్పించామని వెల్లడించారు. తెలంగాణను మహిళలకు అత్యంత సురక్షిత రాష్ట్రం : హైటెక్ సిటీలో మహిళలకు ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేశామని, మహిళలు సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసి ప్రభుత్వానికి అమ్మే అవకాశం కల్పించామని సీఎం తెలిపారు. తెలంగాణలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించామని, పెట్రోల్ బంకులను మహిళాలను నిర్వహించే అవకాశాలు తీసుకవచ్చామని గుర్తు చేశారు. వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో రాష్ట్రానికి మహిళా యూనివర్సిటీ తీసుకువచ్చామని తెలిపారు. జిల్లాల్లో మహిళా కలెక్టర్లు, ప్రభుత్వంలో ముఖ్య పదవుల్లో మహిళలకు ప్రధాన పాత్రను కల్పించామని, తెలంగాణను మహిళలకు అత్యంత సురక్షిత రాష్ట్రంగా తీర్చిద్దామమని అన్నారు. మహిళలు చదువుకొని, ఉద్యోగాలు చేసి ఆర్థికంగా ఎదగాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని వివరించారు. "మహిళల ప్రాధాన్యం గుర్తించి కాంగ్రెస్ పార్టీలో పదవులు ఇస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం మహిళల రక్షణ కోసం అనేక కార్యక్రమాలు చేపట్టింది. మనల్ని మనం సవరించుకోవాలి. మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు తీసుకొస్తున్నాం. సోషల్ మీడియాలో మహిళలపై వేధింపులు పెరుగుతున్నాయి. మహిళలు ఆర్థికంగా బలపడాలనే ఆలోచనతోనే మహిళాశక్తి పథకం తీసుకొచ్చాం. ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలే యజమానులు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. ప్రభుత్వానికి మహిళలపై సంపూర్ణమైన విశ్వాసం ఉంది. మహిళల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తోంది"– రేవంత్ రెడ్డి, తెలంగాణ ముఖ్యమంత్రి.

### సరైన పాలసీలు, విజన్‌తో- ఎలక్ట్రిక్ మొబిలిటీలో

## చైనాతో భారత్ పోటీ పడగలదు



**న్యూ ఢిల్లీ :** సరైన విధానాలు, విజన్‌తో భారత్ ఎలక్ట్రిక్ మొబిలిటీలో చైనాతో పోటీ పడగలదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాం ధీ తెలిపారు. యుద్ధాలు ఎక్కువగా చైనా ఆధి పత్యం చెలాయించే బ్యాటరీ ఆప్టిక్స్, ఎలక్ట్రిక్ మోటార్లు (సాంకేతికత) వైపునకు వేగంగా మారుతున్నాయని అన్నారు. కేరళ తిరువ నంతపురంలోని టెక్నో పార్క్‌లో ఐటీ ఉద్యో గులతో జరిగిన సమావేశంలో ఈ మేరకు రాహుల్ వ్యాఖ్యానించారు. అలాగే రష్యా- ఉక్రెయిన్ యుద్ధం, ఇరాన్- యూఎస్, ఇజ్రాయెల్ మధ్య నెలకొన్న వివాదాలను ఈ సందర్భంగా రాహుల్ ప్రస్తావించారు. "మీరు ఉక్రెయిన్‌కు వెళ్లి యుద్ధభూమిలో ఏమి జరుగుతుందో చూస్తే అసలు విషయం తెలుస్తుంది. సర్క్యులర్ మోషన్‌లో డ్రోన్లు విరుచుకుపడుతున్నాయి. ఇరాన్‌లో సైనికులు బ్యాటరీ ఆప్టిక్స్, ఎలక్ట్రిక్ మోటారుపై ఎక్కువగా ఆధారపడుతున్నారు. ఈ సాంకేతికతలపై చైనా ఆధిపత్యం చెలాయిస్తోంది. అయితే సరైన విధానాలు, విజన్‌తో భారత్ ఎలక్ట్రిక్ మొబిలిటీ సర్క్యులర్ మోషన్‌లో చైనాతో పోటీ పడగలదు" అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

### కాళేశ్వరం కూలిందని చిల్లర మాటలు

## మాట్లాడుతారా



**కరీంనగర్, మార్చి 7 :** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుబంధు ఇచ్చే తెలివి లేదా అని ప్రశ్నించారు. మూడు పంటలకు రైతుబంధు ఇవ్వాలని గతంలో ఆయన చెప్పారని.. కానీ ఇప్పుడు తన హయాంలో మూడు పంటలకు రైతుబంధు ఎగొట్టారని ధ్వజమెత్తారు. (శనివారం) కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి నియోజకవర్గం గోపాలరావుపల్లిలో హరీశ్‌రావు పర్యటించారు. గోపాలరావుపల్లిలో పంట పొలాలను పరిశీలించారు. సాగునీరు లేక అన్నదాతలు పడుతున్న కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖిలో ఆయన మాట్లాడారు. రైతుల దగ్గరకు ఎలా పోతారు..? కాంగ్రెస్ నేతలు ఏ మొహం పెట్టుకుని రైతుల దగ్గరకు పోతారు....? అని హరీశ్‌రావు నిలదీశారు. పోలీసులు లేకుండా జనం దగ్గరకు ఎమ్మెల్యేలు, మంత్రులు వెళ్లగలరా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిందని కాంగ్రెస్ నేతలు చిల్లర మాటలు మాట్లాడుతారా..? అని ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్లే పంటలు పండుతున్నాయని స్పష్టం చేశారు. హైదరాబాద్‌కు తాగునీటిని అందించేది కాళేశ్వరం నీళ్లేతోనేనని తేల్చిచెప్పారు. తమపై చిల్లర వ్యాఖ్యలను బంద్ చేయాలని.. లేకపోతే తాము ఊరుకోమని హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిందని అడ్డగోలు ఆరోపణలు చేస్తారా..? అని ఆగ్రహించారు. ఈ ప్రాజెక్టును ఎండబెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. మేడిగడ్డ పిల్లర్లను రేవంత్‌రెడ్డి సర్కార్ వెంటనే రిపేర్ చేయాలని డిమాండ్ చేశారు. రెండేళ్లలో కనీసం పది వేల ఎకరాలకు నీరిచ్చారా....? అని హరీశ్‌రావు ప్రశ్నల వర్షం కురిపించారు.

### దంచికొడుతున్న

## ఎండలు



**హైదరాబాద్, మార్చి 7:** తెలంగాణలో( మార్చి మొదటి వారం నుంచే ఎండలు దంచికొడుతున్నాయి. ఎండల తీవ్రత, ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్న పరిస్థితి. ఉదయం11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు బయట తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని భారత వాతావరణ విభాగం() అధికారులు కీలక సూచనలు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు 34 నుంచి40 డిగ్రీల వరకు నమోదవుతున్నాయి.

### శాంతి బాటలో మావోయిస్టులు సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో

## భారీగా లొంగుబాటు.



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర రాజకీయ మరియు భద్రతా చరిత్రలో ఒక కీలక ఘట్టం ఆవిష్కృతం కానుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో భారీ సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోవడానికి సిద్ధమయ్యారు. సుమారు 126 మంది మావోయిస్టులు హింసా మార్గాన్ని వీడి, ప్రజాస్వామ్య మా ర్గంలోకి వస్తున్నట్లు అధికారిక వర్గాల సమాచారం. వీరంతా తమ వద్ద ఉన్న ఆయుధాలను ప్రభుత్వానికి అప్పగించి, జనజీవన స్రవంతిలో కలవ నున్నారు. ముఖ్యంగా దేవ్‌జీకి చెందిన పీఎల్‌జీఏ కమిటీ మొత్తం ఈ నిర్ణయం తీసుకోవడం విశేషం. రాష్ట్ర చరిత్రలోనే ఇంత పెద్ద సంఖ్యలో మా వోయిస్టులు ఒకేసారి లొంగిపోవడం ఇదే మొదటిసారి అని అధికారులు చెబుతున్నారు. ఈ పరిణామం రాష్ట్రంలో శాంతిభద్రతల పరంగా ఒక శుభపరిణామంగా భావిస్తున్నారు. లొంగిపోయిన వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పునరావాసం కల్పించి, వారు సాధారణ జీవితం గడపడానికి అవసరమైన సహాయ సహకారాలను ప్రభుత్వం అందిం చనుంది. ఆయుధాలతో సహా వారు బయటకు రావడం మావోయిస్టు ఉద్యమానికి ఒక పెద్ద ఎదురుదెబ్బగా విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ కీలకమైన అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు సాయంత్రం 4 గంటలకు హైదరాబాద్, బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మీడియా సమావేశం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా లొంగుబాటుకు సంబంధించిన పూర్తి వివరాలను, వారికి ప్రభుత్వం ప్రకటించే ప్యాకేజీలను ముఖ్యమంత్రి వివరించే అవకాశం ఉంది. ఈ భారీ లొంగుబాటుతో అడవి బాట పట్టిన వారు తిరిగి సొంత గూటికి చేరుకుంటుండటంతో వారి కుటుంబాల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

### ముగిసిన ఫిరాయింపు

## ఎమ్మెల్యేల విచారణ



**హైదరాబాద్:** తెలంగాణ రాజకీయాల్లో గత ఏడాది కాలంగా ప్రకంపనలు సృష్టిస్తున్న ఎమ్మెల్యేల ఫిరాయింపుల వ్యవహారం ఇప్పుడు క్లైమాక్స్ కి చేరుకుంది. బీఆర్ఎస్(దీ=వా) పార్టీ నుంచి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శనివారం తుది విచారణను ముగించారు. సుప్రీ కోర్టు విధించిన గడువు నేటితో ముగియనుండటంతో, స్పీకర్ వెలువరించబోయే తీర్పుపై రాష్ట్ర వ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది.
ప్రధానంగా స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్లపై దాఖలైన పిటిషన్లపై నేడు స్పీకర్ ఛాంబర్ లో కీలక విచారణ జరిగింది. ఈ నేపథ్యంలో పది మంది ఎమ్మెల్యేలను ప్రశ్నించారు స్పీకర్, అనంతరం 8 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ క్లీన్ చీట్ ఇచ్చారు. దానం, కడియం కేసులో తీర్పు రిజర్వ్ ఉంచారు. ఉభయ పక్షాల వాదనలు విన్న అనంతరం ఈ కేసులో కూడా విచారణ ముగిసినట్లు స్పీకర్ కార్యాలయం ప్రకటించింది.

## గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ 2026




**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'గద్దర్ ఫిలిం అవార్డ్స్' విజేతల జాబితా విడుదలైంది. ప్రజా యుద్ధనౌక గద్దర్ స్మారకార్థం 14 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఈ అవార్డులను ప్రభుత్వం ప్రకటించింది. 2025 సంవత్సరానికి గానూ జ్యూరీ ఛైర్మన్ మణిశర్మ నేతృత్వంలో ఎంపిక చేసిన విజేతల వివరాలను అధికారికంగా వెల్లడించారు. ఈ జాబితాను జ్యూరీ సభ్యులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు అందజేశారు. ప్రధాన పురస్కారాలు: తెలుగు చిత్ర పరిశ్రమకు చేసిన విశేష సేవలకు గానూ మెగాస్టార్ చిరంజీవికి ఎన్టీఆర్ నేషనల్ అవార్డ్ ప్రకటించారు. అలాగే విలక్షణ నటి జయసుధను అక్కినేని నాగేశ్వర రావు అవార్డు'తో గౌరవించనున్నారు. కమల్ హాసన్‌కు పైడి జైరాజ్ అవార్డు, సింగీతం శ్రీనివాసరావుకు బి.ఎన్.రెడ్డి అవార్డు దక్కాయి. అశ్వనీదత్, ఆర్.నారాయణమూర్తి, రమేష్ ప్రసాద్, సుద్దాల అశోక్ తేజ వంటి ప్రముఖులకు కూడా ప్రత్యేక పురస్కారాలు లభించాయి. సినిమా విభాగంలో విజేతలు: ఈ ఏడాది 'తండేల్' సినిమాకు గానూ నాగచైతన్య ఉత్తమ నటుడిగా ఎంపికయ్యారు. 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమాకు రష్మిక మందన్న ఉత్తమ నటిగా నిలిచారు. 'రాజు వెడ్స్ రాంబాయి' ఉత్తమ చిత్రంగా నిలవడమే కాకుండా, ఆ చిత్ర దర్శకుడు సాయిలు ఉత్తమ దర్శకుడి అవార్డును అందుకున్నారు. మొత్తం 17 విభాగాల్లో ఈ పురస్కారాలను అందజేస్తున్నారు. సామాజిక సందేశాత్మక చిత్రాలకు ఈసారి ప్రాధాన్యతనిస్తూ ప్రత్యేక అవార్డులను కేటాయించడం విశేషం.

### తెలంగాణ మావోయిస్ట్ రాష్ట్ర కమిటీ

## అంతర్ధానమైంది



**హైదరాబాద్, మార్చి 7:** నేటితో తెలంగాణ మావోయిస్ట్ రాష్ట్ర కమిటీ అంతర్థానమైంది డీజీపీ శివధర్ రెడ్డి అన్నారు. తెలంగాణకు చెందిన 7 మంది మావోయిస్టులు మాత్రమే మిగిలి ఉన్నారని, ఆ ఏడు మంది తెలంగాణలో కాకుండా వివిధ రాష్ట్రాల్లో పనిచేస్తున్నారని వెల్లడించారు. శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట 130 మంది మావోయిస్టులు లొంగిపోయారు. దేవ్‌జీకి చెందిన పీఎల్‌జీఏ కమిటీ మొత్తం సరెండర్ అయిపోయింది. తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి ఏబీఎన్‌తో మాట్లాడుతూ.. 'మావోయిస్టు అగ్రనేత గణపతి అజ్ఞాతంలో ఉన్నారు. ఆయన అనారోగ్య కారణాలతో అజ్ఞాతంలో ఉన్నట్టు సమాచారం ఉంది. లొంగిపోవాలని గణపతికి విజ్ఞప్తి చేస్తున్నాము. మావోయిస్టు అగ్ర నేతలు లొంగిపోవడంతో.. రాష్ట్ర కమిటీ నేతలు, కమిటీ సభ్యులు కూడా లొంగిపోవడానికి ముందుకు వస్తున్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులను లొంగి పోవడానికి స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు'. 130 మందిని వివిధ ప్రాంతాల నుండి తీసుకుని వచ్చాం. 130 మందిని ఒక చోట చేర్చడానికి మా డిపార్ట్‌మెంట్ తీవ్రం గా శ్రమించింది. లొంగిపోయిన మావోయిస్టులకు నిబంధనలకు అనుగుణంగా పునరావాసం కల్పిస్తాం' అని అన్నారు.

# యూపీఎస్సీలో సత్తా చాటిన వారికి అభినందనలు. శుభాకాంక్షలు తెలిపిన బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి ఎన్ నాయక్



**హనుమకొండ జిల్లా 7 న్యూస్**
యుపిఎస్సి లో సత్తా చాటిన యువ ఆఫీసర్లకు సామాజిక జాతీయ భావం గల చైతన్యవాది, బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వి ఎన్ నాయక్ అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుతూ మాట్లాడారు... దేశ, ప్రజల భవిష్యత్తు యువకుల చేతుల్లో ఉందని, నిస్వార్థపు సేవలు క్షేత్రస్థాయిలో చేరేలా చూస్తే సర్వజన, విశ్వజననీ ఆశీర్వాదం దక్కుతాయని ప్రజల మన్ననలు పొందుతారని కొనియాడారు... తెలంగాణ రాష్ట్రానికి ఎక్కువ ర్యాంకులు రావడం అద్భుతం అన్నారు అలాగే మా బంజారా లంబాడి యువకులు బానోతు లక్ష్మీ అర్చన, బానోతు భరత్ కుమార్, గుగులోతు దేవేందర్ నాయక్, ఇస్లావత్ హర్షవర్ధన్ గొప్ప ర్యాంకులు సాధించడం అభినందనీయమని అలాగే వారిని మిగతా బంజారా లంబాడి యువకులు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు.. అలాగే ఢిల్లీలో జరిగే ట్రైబల్ ఆర్ట్ ఫెస్ట్ కు ఒక లంబాడ బిడ్డ సెలెక్ట్ కాకపోవడం బాధాకరమని, లంబాడ వేషధారణ నుంచి జాలువారిన సాంస్కృతి, సాంప్రదాయం గిరిజన బంజారా లంబాడ దినచర్య కళాత్మమైన ఆర్ట్ కొరవడిందా? మన నైపుణ్య ప్రతిభ కళను వె లక్కి తీసి గుర్తింపు పొందుతూ ముందుకు కొనసాగాలని పోరిక వి. ఎన్ నాయక్ అన్నారు.

# మాగనూర్ జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ.పాఠశాలలో. ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు.




**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.**
మాగనూర్ మండలంలోని జడ్.పి.హెచ్.ఎస్. మాగనూర్ పాఠశాలలో ఈ స్వయం పరిపాలన దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రను స్వీకరించి వివిధ తరగతుల్లో బోధన నిర్వహించి తమ నాయకత్వ మరియు నిర్వహణ సామర్థ్యాలను ప్రదర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో మంచి నాయకులుగా ఎదగడానికి స్వయం పరిపాలన దినోత్సవం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థులు పాఠశాల నిర్వహణ, బోధన, క్రమశిక్షణ వంటి అంశాలను సమర్థంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులను ప్రోత్సహిస్తూ మార్గదర్శకత్వం అందించారు.

# అతివ.అన్నింటా తెగువ అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు.

**- సామాజిక కార్యకర్త బిజ్వార్ అరుణ మహేష్ గౌడ్.ఎం ఎస్ సి బి ఈడి;**



**మన మహతి.న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా**
మక్తల్ నియోజకవర్గం.ఆమె ఒక తల్లి,కూతురు,సోదరి,భార్య.. వీటన్నిటికీ మించి శక్తి యుక్తులు కలిగిన ఓ పోరాట నారీమణి అని ఇప్పుడు ఆమె ఆకాశంలో సగం కాదు అని ఇంట ఆమెనే అని అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని సామాజిక కార్యకర్త బిజ్వార్ అరుణ మహేష్ గౌడ్ నేటి అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.గతంలో వంటింటికే పరిమితమైన మహిళలు ప్రస్తుతం అన్నిటిలోను ఆదర్శంగా ముందుకు సాగుతున్నారని నేటి ఆమె అడుగు వేయని రంగమే లేదని,చేయని పనే లేదని తెలిపారు.భగవంతుడు అన్ని చోట్ల ఉండలేడని తనకు బదులుగా అమ్మను సృష్టించాడని పెద్దలంటారన్నారు. ముద్దులొలికే కూతురుగా,ఇంటి పనుల్లో సహాయకురాలిగా,సమాజ స్థితిగతులను అవగాహన చేసుకునే విద్యార్థిగా,జీవిత భాగస్వామిగా,పిల్లలను సాకే సృష్టికర్తగా,కుటుంబాన్ని చక్కదిద్దే ప్రణాళిక రచయితగా,శ్రామిక మహిళగా,ఉద్యోగినిగా అన్నిటికీ మించి అమ్మగా సాగే జీవితమే ఆమె అన్నారు. దీనికిగాను స్త్రీలు పూర్తిస్థాయిలో విద్యావంతులైతేనే సమాజం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అందుకోసం ప్రతి ఒక్క స్త్రీ కృషి చేస్తూ మహిళలు మానవాళికి దిక్సూచిగా ఉండాలని అరుణ మహేష్ గౌడ్ పిలుపునిచ్చారు.

# క్రీడల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు మెడల్స్ సర్టిఫికెట్స్ అందజేత



**జిల్లా ప్రధాన కార్యదర్శి పిఈటి బి గోపాలం**
**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా**
మక్తల్ నియోజకవర్గం.ఈనెల 1న బండ్లగూడ నాగోల్ వాటర్ బోర్డ్ సెంట్రల్ గ్రౌండ్లో జరిగిన , అస్మిత ఖే లో ఇండియా రాష్ట్రస్థాయి మహిళల సైక్లింగ్ పోటీలలో రాష్ట్రవ్యాప్తంగా 272 మంది సైకిల్ రైడర్స్ పాల్గొనగా,నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ఆధ్వర్యంలో జిల్లా నుండి 60 మంది బాలికలు పాల్గొనగా, అందులో మక్తల్ శ్రీ గీతం పాఠశాల బాలికలు సైకిలింగ్ రైడర్స్ 9 మంది కావ్య శ్రీ, నందిని ,మమత ,రక్షిత ,శ్రీ మహాలక్ష్మి ,స్వర్ధిని, వైష్ణవి, దీక్షిత, అశ్విని పాల్గొని, మంచి ప్రతిభ చాటి 16 సంవత్సరాల లోపు 10 కిలోమీటర్ల సైకిల్ పోటీలలో , ప్రతిభ కనబరిచి మెడల్స్, ప్రశంసా పత్రాలు పొందినట్లు, పాఠశాల కరస్పాండెంట్ బి. వెంకటేష్ పిఈటి జి. చంద్రకళ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రస్థాయి సైకిల్ పోటీలలో నైపుణ్యతను ప్రదర్శించిన సైకిల్ రైడర్స్ ను, అందుకు కృషి చేసిన పాఠశాల పి ఈ టి జి .చంద్రకళను ఈ నెల 7 న పాఠశాలలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం, కరస్పాండెన్స్ బి. వెంకటేష్ మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేసి, ఘనంగా సన్మానించి అభినందించారు. , బి.గోపాలం మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని, సమాజంలో గౌరవం సంపూర్ణ ఆరోగ్యం స్పోర్ట్స్ కోటాలో సర్టిఫికెట్స్ వలన ఉద్యోగాలు లభిస్తాయని,ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన రాజంపేట టిడిపి యువనేత పసుపులేటి వీర పవన్ కుమార్



**ఉమ్మడి కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం**
ఓ వ్యక్తి జీవితంలో స్త్రీ చాలా పాత్రలు పోషిస్తుంది తల్లి మొదలు చెల్లి భార్య గురువు ఇలా ఎన్నో బాధ్యతలను ఆమె అలవోకగా చేయగలదు ఆమెలోని గొప్పదనం ఏంటంటే ఓ వైపు ఇంటిని చక్కబెడుతూనే మరోవైపు సంఘంలోనూ ఎన్నో రోల్స్ పోషిస్తుంది మగవారికి సమానంగా టీచర్ ఇంజనీర్ పైలెట్ వంటి బాధ్యతలను కూడా ఆమె స్వీకరించి వందశాతం వాటికి న్యాయం చేస్తుంది నేటి కాలంలో స్త్రీలు సాధించిన విజయాలు నిజంగా ఆకాశాన్నంటాయి వీటన్నింటికి ప్రతీకగా ప్రపంచంలోని మహిళల కోసం అంతర్జాతీయ మహిళా దినోత్సవంని ఏర్పాటు చేశారుముందుకాలంతో పోల్చితే రోజురోజుకి మహిళలు ముందుకు సాగుతున్నారు దేశ ఆర్థికాభివృద్ధిలో వారి పాత్ర కీలకం. ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుగుతుంది ఈ రోజున వారు సాధించిన విజయాలకి గుర్తుగా వారిని గౌరవించే రోజు ఇక 2024 ఇంటర్నేషనల్ విమెన్స్ డే థీమ్ ఇన్‌స్పైర్ ఇన్‌క్లూజన్ దీని అర్థం మహిళలకు అన్ని రంగాల్లో అవకాశం ఇచ్చి అభివృద్ధికి బాట వేయడం ఇక మహిళా దినోత్సవ చరిత్ర గురించి మాట్లాడితే నేడు అన్ని రంగాల్లోనూ ముందున్న మహిళలు తమ అద్భుత తెలివి ఆలోచించే విధానంతో రోజురోజుకి పురోగతి సాధిస్తున్నారుచరిత్ర విషయానికొస్తే 1909 ఫిబ్రవరి 28న ఖూూ న్యూయార్క్ నగరంలో అమెరికన్ సోషలిస్ట్ పార్టీ జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంది కార్మిక కార్యకర్త థెరిసా మల్కెయిల్ నగరంలోని రెడీమెడ్ గార్మెంట్స్ కార్మికులపై జరుగుతున్న అణచివేతని ఖండిస్తూ ఈ దినోత్సవాన్ని ప్రారంభించారు దీని ప్రాముఖ్యతని చూసి ముగ్ధులైన అమెరికన్ సోషలిస్ట్ నాయకులు మహిళా దినోత్సవాన్ని ఎందుకు జరుపుకోవాల్సిన అవసరం ఉందో చెప్పారు కానీ ఆ టైమ్‌లో ప్రత్యేకమైన రోజుని అనుకోలేదుఇదే నేపథ్యంలో 1975, 1977లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఐరాస నిర్వహించింది సంస్థ సంబరాలు ప్రారంభించి మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించింది. ఈ రోజున మహిళల హక్కులని కాపాడి వారు శాంతియుతంగా జీవించేందుకు చర్యలు తీసుకోవాలని కట్టుబడి ఉందిమహిళా దినోత్సవం లక్ష్యం ఈ రోజున వివిధ రంగాల్లో విజయాలు సాధించిన మహిళల్ని గుర్తించి వారికి గౌరవిస్తారు సాంఘిక రాజకీయ సాంస్కృతిక కార్యక్రమాల్లో స్త్రీ పురుషులు సమానమని చెప్పడమే ముఖ్య ఉద్దేశ్యంఇక ఈ రోజున ప్రత్యేకమైన కొన్ని రంగుల దుస్తులు కూడా ధరిస్తారు ఎక్కువగా ఊదారంగు(పర్పుల్) ఆకుపచ్చ తెలుపు రంగుల వస్త్రాలని ధరిస్తారు ఇక్కడ పర్పుల్ అంటే ఊదా రంగా న్యాయ గౌరవానికి సూచనగా ఆకుపచ్చ రంగు హామిని ఇస్తుంది ఇక తెలుపు స్వచ్ఛతకి సూచనగా ధరిస్తారుఅదే విధంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏ దేశానికి సంస్థ సంఘానికి మాత్రమే పరిమితం కాలేదు ప్రపంచ వ్యాప్తంగా దీనిని జరుపుకుంటారు అని రాజంపేట టిడిపి యువనేత పసుపులేటి వీర పవన్ కుమార్ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు

# సులానగర్‌లో మండల స్థాయి బాలా మేళా

**మన మహతి న్యూస్ టేకులపల్లి** జెడ్పీహెచ్ఎస్ సులానగర్ పాఠశాలలో మండల స్థాయి బాలా మేళా నిర్వహించారు. కార్యక్రమానికి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దేవదాసు, గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి. హాథీరామ్ నాయక్ పాల్గొన్నారు.మండలంలోని ఆరు కాంప్లెక్స్‌ల పరిధిలోని పాఠశాలల నుండి తెలుగు, గణితం, ఇంగ్లీష్ మరియు కథా వినిపింపు విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మండల స్థాయికి ఎంపిక చేశారు. మొత్తం 30 మంది విద్యార్థులకు పాఠ్య విషయాల్లో, మరో 30 మందికి కథా వినిపింపులో పరీక్షలు నిర్వహించారు.ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన ప్రతి తరగతి నుండి ఒక్కొక్కరిని చొప్పున పాఠ్య విషయాల్లో ఐదుగురు, కథా వినిపింపులో ఐదుగురు విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. కార్యక్రమాన్ని ఆర్పీలు వి. రమేష్ బాబు, మంగీలాల్, సారయ్య, విష్ణు ప్రియ, రాథోడ్ వెంకట్రామ్, పూల్ సింగ్ నిర్వహించారు.



# కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్‌లో 5వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం


**- మార్చి 16, 17తేదీలలో ఎంపికలు**

**మన మహతి న్యూస్ పాల్వంచ**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్‌లో 5వ తరగతి ప్రవేశాల కోసం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. చందు, ఫిజికల్ డైరెక్టర్ ఎస్. బాలసుబ్రమణ్యం తెలిపారు.ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ 5వ తరగతిలో 40 నూతన సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అలాగే బ్యాక్‌లాగ్ సీట్లలో 6వ తరగతికి 7 సీట్లు, 9వ తరగతికి 4 సీట్లు, 10వ తరగతికి 1 సీటు ఉండగా మొత్తం 12 సీట్లు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో హెచ్‌ఎం ఎం. చందు, ఫిజికల్ డైరెక్టర్ ఎస్. బాలసుబ్రమణ్యం తో పాటు స్టాఫ్ సెక్రటరీ ఎస్. బాలు, స్వరూప రాణి, సతీష్ కుమార్, ఇంగ్లీష్ బాలు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# అదనపు కలెక్టర్ పాండును కలిసిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వినతి.





**సంగారెడ్డి, మార్చ్ 07,మన మనతి న్యూస్ :**
సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ పాండు ను సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్. శనివారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంగారెడ్డి నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.
గ్రామాల్లో తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు కొత్త బోర్లు మంజూరు చేయాలని, పేదల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు ఇళ్ల పథకం . పథకాన్ని వేగవంతంగా అమలు చేయాలని ఎమ్మెల్యే కోరారు. అలాగే ఎమ్మెల్యే కోటాలో కేటాయించిన ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా కంది మండలం చిమ్నాపూర్ గ్రామంలో పాఠశాల భవన నిర్మాణానికి తగిన స్థలం కేటాయించాలని కోరారు. భవన నిర్మాణానికి దాతలు సిద్ధంగా ఉన్నందున పనులను త్వరగా ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ విషయాన్ని ఇప్పటికే పలు మార్లు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఇంకా 2026--2027 సంవత్సరానికి సంబంధించి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఉపాధి హామీ పథకం) ద్వారా ప్రతిపాదించిన పనులకు సంగారెడ్డి నియోజకవర్గంలోని కంది, కొండాపూర్, సదాశివపేట, సంగారెడ్డి మండలాలకు రూ.2.86 కోట్ల నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. అభివృద్ధి పనులు వేగంగా పూర్తయ్యేలా జిల్లా యంత్రాంగం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పాండు సమస్యలను పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, విఠల్, బీఆర్ఎస్ నాయకులు జీవీ శ్రీనివాస్, పరుశరామ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ సెంటర్‌లో గర్భిణి మహిళలకు సీమంతం

**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి**

లక్ష్మీదేవిపల్లి మండలం పాత డిపో అంగన్వాడీ సెంటర్‌లో ఆరోగ్యలక్ష్మి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, సర్పంచ్ బానోతు రాణి,ఐసీడీఎస్ సూపర్వైజర్ రమాదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సెంటర్‌లో ఒక గర్భిణి మహిళలకు సాంప్రదాయబద్ధంగా సీమంతం నిర్వహించారు. అనంతరం గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నపిల్లల ఆరోగ్యం, పోషణపై అవగాహన కల్పించారు.అంగన్వాడీ సెంటర్‌లో పిల్లలకు గుడ్లు అందించేందుకు తల్లులు 10 బౌల్స్‌ను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు, గ్రామ పెద్ద అన్వర్ పాషా, అంగన్వాడీ టీచర్ తాటి చిన్న దేవి, హెల్త్ సిహెచ్ఓ లతా జ్ఞానేశ్వరి, ఏఎన్ఎం మౌనిక, ఆశా వర్కర్ ఆశలతతో పాటు తల్లులు,గర్భిణీలు, బాలింతలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకొన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కర్ని విద్యార్థులు



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా**

మక్తల్ నియోజకవర్గం.స్వపరిపాలన దినోత్సవం సాధారణంగా పాఠశాలల్లో నిర్వహించే ఒక ప్రత్యేక కార్యక్రమం. ఇందులో విద్యార్థులు ఉపాధ్యాయులుగా, ప్రధానోపాధ్యాయులుగా, మండల మరియు జిల్లా విద్యాధికారులుగా మరియు జిల్లా కలెక్టర్ గా ఇతర సిబ్బందిగా బాధ్యతలు స్వీకరించి, ఒక రోజు పాఠశాల పరిపాలనను స్వయంగా నిర్వహించారు . ఇది విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు, బాధ్యత మరియు క్రమశిక్షణను పెంపొందించడము తో పాటు ఉపాధ్యాయుల గొప్పతనాన్ని తెలుసుకోగలిగారు. ఇది విద్యార్థులకు ఆత్మవిశ్వాసాన్ని పెంచి, వారి భవిష్యత్తు నాయకత్వ నైపుణ్యాలకు పునాది వేస్తుంది.ఈ కార్యక్రమం లో ఒక రోజు కలెక్టర్ గా అక్షయ, జిల్లా మరియు మండల విద్యాధికారులుగా ప్రవళిక, జి. శివ పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పల్లవి బాధ్యతలు నిర్వహించడము జరిగినది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు చదువుతో పాటు, పరిపాలన మరియు సామాజిక బాధ్యతలను కూడా అర్థం చేసుకునే అవకాశం కలుగుతుంది అని తెలిపారు పై కార్యక్రమం లో ఉపాధ్యాయులు నరేష్, లక్ష్మీకాంత్, అశోక్, నరేందర్, మహిళా ఉపాధ్యాయులు శ్రీమతి శిరీష, మీరా కుల్కర్ణి, రూప, తిరుమల, కృష్ణవేణి, అలాగే ప్రియాంక పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్నికల వరకే రాజకీయాలు ఎన్నికల తర్వాత అభివృద్ధి కోసం అందరూ కలసి పనిచేయాలని.

**- సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు.**



**సంగారెడ్డి, మార్చ్ 07,మన మహతి న్యూస్ :**

కంది మండలం చిమ్నాపూర్ గ్రామ పంచాయతీ నూతన భవనాన్ని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఘనంగా ప్రారంభించారు. స్థానిక గ్రామ సర్పంచ్ కృష్ణ గౌడ్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి పంచాయతీ వ్యవస్థ ఎంతో కీలకమని అన్నారు. ఎన్నికలు ముగిసిన తర్వాత రాజకీయ విభేదాలను పక్కన పెట్టి గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు మనపై నమ్మకం ఉంచి ఆశీర్వదించి గెలిపించారని, వారి ఆశలు నెరవేర్చడం మన బాధ్యత అని పేర్కొన్నారు.నూతన పంచాయతీ భవనం ద్వారా గ్రామ ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని తెలిపారు. గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే గ్రామంలో స్కూల్ భవన నిర్మాణానికి కూడా పూర్తి సహకారం అందిస్తామని ఎమ్మెల్యే గారు తెలిపారు. గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు కలసికట్టుగా పనిచేస్తే గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే గారిని శాలు వాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, మం.పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంచేందర్ నాయక్, ఆంజనేయులు, ఉప సర్పంచ్ మోతిలాల్, మాజీ జడ్పీటీసీ మనోహర్ గౌడ్ ,సుధీర్ రెడ్డి ,సాయిగౌడ్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కిన్నెరసాని స్పోర్ట్స్ స్కూల్ ను సందర్శించిన స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు,ఏ ఎస్ ఓ వెంకట నారాయణ

**- విద్యార్థులకు క్రీడల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలి**



**మన మహతి న్యూస్ పాల్వంచ** శనివారం ఉదయం కిన్నెరసాని స్పోర్ట్స్ స్కూల్‌ను ఎస్ఓతో సందర్శించారు. ఆ సమయంలో గ్రౌండ్‌లో క్రీడా కార్యక్రమాలు కొనసాగుతుండగా, కోచ్‌లు క్రీడాకారులను క్రాస్ కంట్రీ రన్నింగ్‌కు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా క్రీడాకారులు, కోచ్‌లతో మాట్లాడి పలు సూచనలు,మార్గదర్శకాలు ఇచ్చారు.మార్చి నెలాఖరులోపు బ్యాటరీ టెస్ట్ మరియు పెర్ఫార్మెన్స్ టెస్ట్‌కు సంబంధించిన అన్ని రికార్డులను పూర్తి చేయాలని గిరిజన సంక్షేమ శాఖ స్పోర్ట్స్ ఆఫీసర్ బి.గోపాలరావు, ఏ ఎస్ ఓ వెంకట నారాయణ కోచ్ లకు ఆదేశాలిచ్చారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం.

**- సందర్భంగా డాక్టర్ హట్కర్ లలిత ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం లలిత హాస్పిటల్ సంగారెడ్డి లో ఘనంగా నిర్వహించారు.**





**సంగారెడ్డి జిల్లా మార్చి 7 న్యూస్**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఈసందర్భంగా డాక్టర్ హట్కర్ లలిత మాట్లాడుతూ, ఈ దినోత్సవాన్ని మొదట అంతర్జాతీయ మహిళా శ్రామిక దినోత్సవంగా పిలిచేవారన్నారు. దుర్గబాయ్ దేశ్ ముఖ్ ,ఝాన్సీ రాణి ,ఇందిరాగాంధీ వంటి మహిళలునేటి మహిళలు ఆదర్శం అన్నారు. పనిచేసే ప్రదేశాల్లో మహిళలకు గౌరవం, గుర్తింపు ఖచ్చితంగా ఇవ్వాలని పెర్కొన్నారు. ప్రతీ మహిళల ఆర్థిక, రాజకీయహక్కులు , సామాజికం గా ఎదగాలని పిలుపునిచ్చారు. అనంతరం హాస్పిటల్ లో పనిచేసే మహిళా డాక్టర్లను నర్సులను తో కలిసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి సన్మానించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ లు, ఏ ఎన్ ఎం లు టెక్నీషియన్లు హాస్పిటల్ మేనేజ్మెంట్, హాస్పిటల్ సిబ్బందులు మొదలైన వారు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకున్న డాక్టర్ లలిత

# మణుగూరులో అభివృద్ధి పనులపై గిరిజన శాఖ ఈఈ మధుకర్ ఆకస్మిక తనిఖీ



**మన మహతి న్యూస్ మణుగూరు**మణుగూరు మండలంలో జరుగుతున్న రోడ్డు మరియు ఆశ్రమ పాఠశాలల అభివృద్ధి పనులను గిరిజన శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్ ఆకస్మికంగా పరిశీలించారు. పనుల పురోగతిని స్వయంగా పరిశీలించి, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఆశ్రమ పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై వివరాలు అడిగి తెలుసుకుని, విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.కార్యక్రమంలో ఏ ఇ ప్రసాద్ మరియు కాంట్రాక్టర్స్ మంగీలాల్,కొండారెడ్డి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు

# కుటుంబ సమగ్ర సర్వేను పరిశీలించిన తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారి - పి.పోసి బాబు

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ ఏ.కొండూరు న్యూస్,మార్చి.8**

ఎన్టీఆర్ జిల్లా ఎ.కొండూరు మండలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుటుంబ సమగ్ర సర్వే కార్యక్రమాన్ని శనివారం తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారి పి.పోసి బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా కంభంపాడు గ్రామంలో జరుగుతున్న ఇంటింటి సర్వే కార్యక్రమానికి ఆయన హాజరై సర్వే ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను ఖచ్చితంగా నమోదు చేయడం ఎంతో ముఖ్యమని తెలిపారు. గృహాలలో ఉన్న మౌలిక వసతులు,కుటుంబ సభ్యుల సంఖ్య,వారి విద్యా స్థాయి, ఉద్యోగ పరిస్థితులు,ఆర్థిక స్థితిగతులు,గృహ నివాస పన్ను, విద్యుత్ మీటర్ వివరాలు తదితర అంశాలను సర్వేలో నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సర్వే ద్వారా ప్రభుత్వం ప్రజల సామాజిక,ఆర్థిక పరిస్థితులను అంచనా వేసి వివిధ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు.మండలంలో ఇప్పటివరకు 86.76 శాతం కుటుంబాల సర్వే పూర్తయిందని,మిగిలిన 13,శాతం సర్వేను కూడా వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి ఇంటికి వెళ్లి పూర్తి వివరాలు నమోదు చేయడంతో పాటు ఎవరూ సర్వేలో మిగిలిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.అలాగే గ్రామీణ ప్రాంతాల్లో గృహ సముదాయాల ఇంటి పన్ను వసూలును కూడా వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఇంటి పన్ను వసూళ్లలో నిర్లక్ష్యం చేయకుండా శాతం వసూలు లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి అధికారి బాధ్యతతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ ఎన్.అరవింద్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి. శ్రీనివాసరావు, సంబంధిత శాఖల సిబ్బంది, పాల్గొన్నారు.



# 5వ తరగతి స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాలపై అవగాహన: ఏ ఎస్ ఓ వెంకట నారాయణ

**మన మహతి న్యూస్ ములకలపల్లి**

5వ తరగతి స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాలపై అవగాహన కల్పించేందుకు ములకలపల్లి మండలంలోని ఒడ్డు రామవరం,ఎంఎ యూపీఎస్ వీకే రామవరం,పాఠశాలలను ఏ ఎస్ ఓ వెంకట నారాయణ సందర్శించారు. అక్కడి ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు స్పోర్ట్స్ స్కూల్‌లలో లభించే సౌకర్యాలు,క్రీడల ద్వారా పొందే ప్రయోజనాల గురించి వివరించారు.మార్చి 16, 17 తేదీలలో కిన్నెరసాని స్పోర్ట్స్ స్కూల్‌లో స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాల కోసం బ్యాటరీ టెస్ట్‌లు, ఫిజికల్ ఫిట్నెస్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలియజేసి,ఆసక్తి ఉన్న విద్యార్థులను పరీక్షలకు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కే.శ్రీనివాసరావు, డి రామయ్య తదితరులు పాల్గొన్నార



## విద్యుత్ షాక్ తో మృతి చెందిన రైతు దేవప్ప కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్.నియోజకవర్గం.మాగనూరు మండల కేంద్రానికి చెందిన యువరైతు బచ్చి దేవప్ప తన వ్యవసాయ పొలం దగ్గర ప్రమాదవశాత్తు కరెంటు షాకుకు గురై మరణించాడు దేవప్ప కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం నారాయణపేటజిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ , జిల్లా నాయకులు పుంజనూరు ఆంజనేయులు, భరత్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు.దేవప్ప అతి నిరుపేద రైతు రెక్కడితే కానీ పూట గడవని పరిస్థితి కాబట్టి ,ఆయన పిల్లలకు ప్రభుత్వం గురుకుల పాఠశాలలో ఉచిత విద్యా అందించాలని, మృతుని కుటుంబానికి తక్షణమే ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని అన్నారు.

## శిల్పారామంలో అలరించిన కూచిపూడి



**శేరిలింగంపల్లి మన మహతి న్యూస్ మార్చ్ 7:** శిల్పారామం మాదాపూర్ లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా భరతనాట్యం , కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. కుమారి శాయశ్రీ పాటిల్ భరతనాట్య ప్రదర్శన లో శాంకరి శాంగురు, కాలాయి తుకి, కల్యాణ రామ మరియు భాగ్యదా లక్ష్మి అంశాలను ప్రదర్శించి మెప్పించారు. స్వరాంజలి డాన్స్ అకాడమీ నాట్య గురువులు వర్ష రెడ్డి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో ముదకరత మోదకం, నటేశ కౌతం, భో శంభో, కాళీ కౌతం, అష్టలక్ష్మి , అయిగిరినందిని , దశావతరం, తక్కువేమి మనకు మొదలైన అంశాలను కళాకారులూ రమ్య, నికిత, శ్రీకరీ, వర్షిత, శ్రీనిక, సంజన, సింధూజ, శ్రీనిధి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక అమలులో అందరూ భాగస్వామ్యం కావాలి.. సర్పంచ్ ఉప సర్పంచ్ గూగులోత్ వినోద రవీందర్ నాయక్






**వరంగల్ జిల్లా మార్చ్ 7 న్యూస్**
వరంగల్ జిల్లా సంగెం మండలం పెద్ద తండ గ్రామ పంచాయతీ లొ , గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యాచరణ..పాఠశాల, అంగన్వాడీ కేంద్రాల లో స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్న , సర్పంచ్ ఉపసర్పంచ్ గుగులోత్ వినోద రవీందర్ నాయక్ మరియు పంచాయతీ సెక్రెటరీ యాదగిరి గారు అదేవిదంగా గ్రామ సిబంది పాల్గొన్నారు

## అనారోగ్యంతో ఆస్పత్రిలో ఉన్న ఉన్న మామిడి సందీప్ కు ఎల్ ఓ సి ముఖ్యమంత్రి పండును తక్షణ మంజూరు చేయించిన - శాసనసభ్యులు కులిక పూడి

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి. 8**




తిరువూరు మండలం, ఆంజనేయపురం గ్రామానికి చెందిన మామిడి సందీప్ సన్నాఫ్ శేఖర్ అనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందితో ఉన్న వారి కుటుంబ సభ్యులు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు ని సంప్రదించగా వెంటనే సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 99,470/- రూపాయల (ఎల్ ఓ సి ) మంజూరు చేపించడం జరిగింది.ఆరోగ్య పరిస్థితి బాగోలేక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న మాకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందించిన శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన కుటుంబ సభ్యులు.

## విజయవాడ టు జగదలపూర్ ఎన్ హెచ్ 30 - జాతీయ రహదారి బ్రిడ్జిపై కృష్ణా జలాల్ పైప్ లైన్ లీక్

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ ఏ.కొండూరు న్యూస్,మార్చి. 8**



విజయవాడ టు జగదల్ పూర్ నేషనల్ హైవే రోడ్ నెంబర్ -30 ఏ.కొండూరు (మం) పోలిశెట్టిపాడు స్టేజ్ సమీపంలో బ్రిడ్జి వద్ద జాతీయ రహదారిపై ఉన్న కృష్ణాజలాలపైప్ లైన్ లిక్ కారణంగా నేషనల్ హైవేపై వెదజల్లుతూ వృధాగా పోతున్న త్రాగునీరు.
ట్రైల్ పూర్తిచేసుకుని త్వరలో పూర్తిస్థాయిలో ప్రారంభానికి సిద్ధమవుతున్న కృష్ణాజలాల సరఫరా పథకం.త్రాగునీరు లీకేజీపై అధికారుల నిర్లక్ష్యం మరోసారి తేటతెల్లమైంది.
హైవే రోడ్డు కావడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటంతో ఆందోళన వ్యక్తం చేస్తున్న వాహనదారులు.సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టి లీకేజీ మరమ్మతులు చేపట్టాలని కోరుతున్న పరిసర ప్రాంతాల ప్రజలు ప్రజలు హైవే ప్రయాణికులు

# మహిళలు గెలిచిన రోజే ఈ సమాజం గెలిచినట్టే"

**- అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి సందేశం..**





**సంగారెడ్డి, మార్చ్ 07,మన మహతి న్యూస్ :**
ఇంటీనేషనల్ ఉమెన్స్ డేస్ సందర్భంగా హైదరాబాద్‌లోని టీజీఐఐసీ కేంద్ర కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీజీఐఐసీ చైర్‌పర్సన్.నిర్మల జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మహిళా ఉద్యోగులతో కలిసి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటల్లో మహిళా సిబ్బందితో కలిసి నిర్మలా జగ్గారెడ్డి సరదాగా గడిపారు. మహిళల పాత్రను గౌరవిస్తూ వారితో పరస్పరం ముచ్చటించారు.కార్యక్రమంలో మాట్లాడిన ఆమె, మహిళలను గౌరవించుకోవడానికి మరియు సమాజంలో వారి పాత్రను గుర్తించడానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటామని అన్నారు. అమ్మగా, అక్కగా, సోదరిగా, కూతురిగా ప్రతి ఇంట్లో వెలుగులు నింపేది మహిళలేనని పేర్కొన్నారు.నేటి మహిళ కేవలం ఇంటికే పరిమితం కాకుండా అంతరిక్షం నుంచి ఒలింపిక్స్ వరకు, ఐటీ రంగం నుంచి రాజకీయాల వరకు ప్రతి రంగంలో తన ప్రతిభను చాటుకుంటోందని తెలిపారు. వృత్తిపరమైన బాధ్యతలు, కుటుంబ బాధ్యతలను సమన్వయం చేసుకోవడంలో మహిళలకు సాటి ఎవరూ లేరని కొనియాడారు.లింగ వివక్షలేని సమాజం నిర్మాణం కోసం అందరూ కృషి చేయాలని, చదువు, ఉద్యోగం, వేతనాల్లో సమాన అవకాశాలు కల్పించాలని ఆమె స్పష్టం చేశారు. మహిళలకు ఆర్థిక స్వేచ్ఛతో పాటు సామాజిక భద్రత కూడా ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఒక మహిళ విద్యావంతురాలైతే ఆ కుటుంబం మొత్తం విద్యావంతులవుతుందని అన్నారు.
మహిళలను కేవలం ఒక్కరోజు మాత్రమే గౌరవించడం కాదు, ప్రతిరోజూ వారి పట్ల కృతజ్ఞతతో ఉండాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మహనీయులైన సావిత్రీబాయి పూలే, రాణి లక్ష్మీబాయి వంటి వీరవనితల స్ఫూర్తితో నేటి తరం మహిళలు ముందుకు సాగాలని సూచించారు. మహిళలు గెలిచిన ఈ సమాజం గెలిచినట్లని నిర్మలా జగ్గారెడ్డి పేర్కొన్నారు.

# రాష్ట్రంలో 13-ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియాను నిషేధిస్తున్నట్లు అసెంబ్లీ వేదికగా ప్రకటించిన - ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపిన

**- మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ మెహర్ బాబా!**
**- సోషల్ మీడియా నిషేధం పిల్లల భవిష్యత్తుకు బంగారు బాట!**

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ అమరావతి న్యూస్,మార్చి. 8**





రాష్ట్రంలో 13 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియాను నిషేధించినట్లు అసెంబ్లీ వేదికగా ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు ధన్యవాదాలు తెలిపిన మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి ఆంధ్ర ప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ మెహర్ బాబా ఈ నిర్ణయం మన పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు నాంది.
పిల్లల మానసిక వికాసం,చదువు మరియు వారి ఆరోగ్యకరమైన ఎదుగుదలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది.
ఈ నిబంధనలకు సంబంధించి పూర్తి విధివిధానాలను 90,రోజుల్లోపు ఖరారు చేసి క్షేత్రస్థాయిలో అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.మన పిల్లల బంగారు భవిష్యత్తు కోసం ప్రభుత్వం తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయానికి తల్లిదండ్రులు మరియు ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరిన సామాజిక వేత, మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి ఆంధ్ర ప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ మెహర్ బాబా వాసం

# సంగారెడ్డి అభివృద్ధికి రూ.4311 కోట్ల ప్రతిపాదనలు

**జిల్లా ఇంచార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి వినతి పత్రం అందజేసిన టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి.**





**సంగారెడ్డి,మార్చ్ 07,మన మహతి న్యూస్ :**
సంగారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి భారీ ప్రణాళికలు రూపొందించారు. సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీలతో పాటు నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులకు సంబంధించిన రూ.4311 కోట్ల విలువైన ప్రతిపాదనలను టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కు సమర్పించారు.మెదక్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశంలో ఈ వినతి పత్రాన్ని అందజేశారు. సంగారెడ్డి, సదాశివపేట పట్టణాల్లో మంజీరా నీటి సరఫరా, పేదలకు ఇళ్ల స్థలాలు, మహబూబ్ సాగర్ సుందరీకరణ, హెచ్‌ఎండీఏ పరిధిలోని చెరువుల అభివృద్ధి వంటి పలు పనులు ప్రస్తుతం వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు.ఈ పనులకు సంబంధించిన అనుమతుల ప్రక్రియను వేగవంతం చేసి అభివృద్ధి నిధులను త్వరగా మంజూరు చేయాలని నిర్మలా జగ్గారెడ్డి మంత్రి వివేక్ వెంకటస్వామిని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి వెంటనే చర్యలు తీసుకోవాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రవీణ్య ను ఆదేశించారు.సంగారెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తో. జగ్గా రెడ్డి తో కలిసి నిర్మలా జగ్గారెడ్డి ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు.
ప్రతిపాదించిన ముఖ్య అభివృద్ధి పనులు
మహబూబ్ సాగర్ సుందరీకరణ -- రూ.500 కోట్లు
సంగారెడ్డి మున్సిపాలిటీలో వివిధ వార్డుల అభివృద్ధి పనులు -- రూ.300 కోట్లు
సంగారెడ్డి పట్టణంలో మంచినీటి సరఫరా అభివృద్ధి -- రూ.170 కోట్లు
సదాశివపేట పట్టణంలో మంచినీటి సరఫరా అభివృద్ధి -- రూ.135 కోట్లు
సంగారెడ్డి పట్టణంలోని రాజీవ్ గృహకల్ప ఇళ్ల సముదాయంలో మౌలిక వసతులు -- రూ.45 కోట్లు
సంగారెడ్డి పట్టణంలో వరద నీటి మళ్లింపుకు ప్రత్యేక డ్రైనేజీ నిర్మాణం -- రూ.130.75 కోట్లు
సంగారెడ్డి మార్కెట్ కమిటీ అభివృద్ధి -- రూ.6 కోట్లు
సంగారెడ్డి పట్టణంలోని శిల్పారామంలో పెండింగ్ పనులు -- రూ.10 కోట్లు
సంగారెడ్డి నియోజకవర్గంలోని చెరువుల సుందరీకరణ -- రూ.3000 కోట్లు.
ఇవే కాకుండా సంగారెడ్డి, సదాశివపేట పట్టణాల్లో ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాల కోసం 200 ఎకరాల చొప్పున భూమి కేటాయింపు, సదాశివపేట మున్సిపాలిటీలో 26 వార్డుల అభివృద్ధికి రూ.208 కోట్లు, గ్రామాల్లో మంచినీటి సరఫరా కోసం రూ.15 కోట్లు, సంగారెడ్డి బైపాస్ రోడ్డులో టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు వంటి ప్రతిపాదనలు కూడా మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.
అలాగే కొండాపూర్ మండలం తొగర్‌పల్లి, ఆలియాబాద్ గ్రామాల్లో 93 మంది లబ్ధిదారులకు 125 గజాల చొప్పున స్థలాల పంపిణీ, సదాశివపేట సిద్ధాపూర్‌లో పట్టాలు కలిగిన 2100 మందికి పొజిషన్ ఇవ్వాలని కూడా ప్రతిపాదించారు.ఈ ప్రతిపాదనలకు ప్రభుత్వం ఆమోదం తెలిపి నిధులు మంజూరు చేస్తే సంగారెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి వేగం మరింత పెరుగుతుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# 16వ వార్డులో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

**మున్సిపల్ కమిషనర్. శ్రీరాములు, ఏ ఈ నాగ శివ, స్థానిక వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని**



**మన మహా త్రి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా... మక్తల్ మున్సిపాలిటీలోని 16వ వార్డులో డ్రైనేజీ క్లీనింగ్ కార్యక్రమం నిర్వహించినట్లు స్థానిక వార్డ్ కౌన్సిలర్ అల్కూరి పావని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ శ్రీరాములు, ఏఈ నాగ శివ హాజరయ్యారని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు నియోజకవర్గ పరిధిలో 99 రోజుల యాక్షన్ ప్లాన్ పకడ్బందీగా అమలవుతుందని అన్నారు. ఇందులో భాగంగా ఐదు దశలలో 99 రోజులపాటు ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని, మార్చి 6వ తేదీ నుంచి జూన్ 12వ తేదీ వరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ అమలవుతుందని అన్నారు.ఏప్రిల్ 2వ తేదీన గ్రామస్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు, 16 న మండల స్థాయిలో, మే 2 న నియోజకవర్గ స్థాయిలో, 22న జిల్లా స్థాయిలో, జూన్ 2న రాష్ట్రస్థాయి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యం, డ్రైవ్ లైవ్, సంక్షేమం, పల్లె అభివృద్ధి, పచ్చదనం పర్యావరణం, మహిళలు, యువత క్రీడలు, విద్య, పర్యాటకం తదితర అంశాలన్నింటికీ సంబంధించి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు బి.చంద్రకాంత్ గౌడ్, చంద్రశేఖర్ గౌడ్ , అల్కురి రవికుమార్, వల్లంపల్లి మధు, గురు, ప్రవీణ్ కుమార్, ఆనంపల్లి రమేష్, కడేచుర్ రాజేష్, రాము సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళామణులకు శుభాకాంక్షలు.

**మహిళల భద్రత, గౌరవం కోసం జిల్లా పోలీస్ శాఖ కట్టుబడి ఉంది. మహిళల భద్రత కోసం జిల్లా భరోసా సెంటర్, షి టీం బృందహాల సేవలను అభినందించిన జిల్లా ఎస్పీ. పరితోష్ పంకజ్ ఐపిఎస్.**

**సంగారెడ్డి, మార్చ్ 07,మన మహతి న్యూస్ : మార్చి-8** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ గారు. సమాజ నిర్మాణంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని, కుటుంబం నుండి దేశ అభివృద్ధి వరకు ప్రతి రంగంలో మహిళలు తమ ప్రతిభను చాటుకుంటున్నారని తెలిపారు. మహిళల భద్రత, గౌరవం కోసం జిల్లా పోలీస్ శాఖ అప్రమత్తంగా పనిచేస్తోందని, మహిళలపై జరిగే నేరాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహిళలు ఎటువంటి సమస్యలు ఎదుర్కొన్నా నిర్భయంగా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. నిర్భయంగా ముందుకు వచ్చినప్పుడే మీకు జరిగిన నేరం తిరిగి పునరావృతం కాకుండా నివారించవచ్చని పేర్కొన్నారు.జిల్లాలో మహిళల భద్రత కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటూ జిల్లా భరోసా సెంటర్ మరియు షీ-టీమ్స్ ద్వారా మహిళల్లో భద్రతాభావాన్ని పెంపొందించేందుకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. పోక్సో మరియు అత్యాచార కేసులలో సంగారెడ్డి జిల్లా భరోసా సెంటర్ ద్వారా బాధితులకు తక్షణ సహాయం అందిస్తూ కౌన్సిలింగ్, మెడికో--లీగల్ సేవలు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (జఔజ) ద్వారా షెల్టర్ సదుపాయం






కల్పించడంతో పాటు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గడిచిన సంవత్సర కాలంలో జిల్లాలో నమోదైన 281 పోక్సో మరియు అత్యాచార కేసులలో



బాధితులకు అన్ని రకాల సేవలు అందించడంతో పాటు బాధితులకు లీగల్ సపోర్ట్ అందించి న్యాయస్థానంలో సమర్థవంతంగా వాదనలు వినిపించడం ద్వారా 6 మంది నిందితులకు శిక్ష పడేలా చేసినట్లు తెలిపారు. మహిళలపై జరుగుతున్న వివిధ రకాల నేరాలను నివారించడానికి మరియు వారిలో అవగాహన పెంపొందించడానికి విద్యాసంస్థలు, పని ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అన్నారు.అత్యవసర పరిస్థితుల్లో డైల్ 100 లేదా జిల్లా షీ-టీం నెంబర్: 8712565672, జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ నెంబర్ 8712656739 ను సంప్రదించాలని సూచించారు.

# ఐఐటీ హైదరాబాద్‌లో ముగిసిన జాతీయ ఆరోగ్య క్లెయిమ్‌ల సదస్సు.




**సంగారెడ్డి, మార్చ్ 07,మన మహతి న్యూస్ :**




.కందిలోని ఐఐటీ హైదరాబాద్ వేదికగా రెండు రోజుల పాటు జరిగిన 'జాతీయ ఆరోగ్య క్లెయిమ్‌ల వినిమయ కేంద్రం' సదస్సు శనివారం వైభవంగా ముగిసింది. ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ ద్వారా ఆరోగ్య బీమా చెల్లింపుల ప్రక్రియను సరళతరం చేయడంపై ఈ సదస్సులో విస్తృతంగా చర్చించారు. గత నెల 22 నుండి 28 వరకు నిర్వహించిన నూతన ఆవిష్కరణల పోటీలలో (హ్యాకథాన్) గెలుపొందిన విజేతలకు ఈ సందర్భంగా బహుమతులు అందజేశారు. నేషనల్ హెల్త్ అథారిటీ ముఖ్య కార్యనిర్వహణాధికారి డాక్టర్ సునీల్ కుమార్ బర్న్వాల్ మాట్లాడుతూ, డిజిటల్ లావాదేవీల రంగంలో వచ్చిన మార్పుల తరహాలోనే, ఆరోగ్య రంగంలో కూడా బీమా చెల్లింపులు వేగంగా, పారదర్శకంగా జరిగేలా ఈ వ్యవస్థను రూపొందించామని తెలిపారు.ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ మాట్లాడుతూ, ప్రజలందరికీ డిజిటల్ ఆరోగ్య గుర్తింపు కార్డులు అందించడంలో తమ రాష్ట్రం ముందంజలో ఉందని పేర్కొన్నారు. ఐఐటీ హైదరాబాద్ డీన్ ప్రొఫెసర్ నరహరి శాస్త్రి, బీమా నియంత్రణ సంస్థ (×=ణూ×) చైర్మన్ అజయ్ సేథ్ తదితరులు పాల్గొని, ఆధునిక సాంకేతికత ద్వారా సామాన్యులకు మెరుగైన వైద్య సేవలు ఎలా అందించవచ్చో వివరించారు. ఈ సదస్సుతో దేశవ్యాప్తంగా ఆరోగ్య బీమా రంగంలో విప్లవాత్మక మార్పులు వస్తాయని ప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# నేడు జహీరాబాద్‌లో మహిళలకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్, ఆరోగ్య శిబిరం.




**సంగారెడ్డి, మార్చ్ 07,మన మహతి న్యూస్** : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం జహీరాబాద్‌లో మహిళల కోసం భారీ ఉచిత ఆరోగ్య, క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఫ్యూయెలింగ్ గ్రోత్ ఫౌండేషన్ ఫౌండర్, ట్రస్టి పైలెట్ బాబి అజ్మీరా ఒక ప్రకటనలో తెలిపారు. స్టార్ హాస్పిటల్స్ సహకారంతో నిర్వహిస్తున్న ఈ శిబిరం జహీరాబాద్‌లోని పాస్తాపూర్ రోడ్డులో గల డాక్టర్ =ూ= స్కూల్/జూనియర్ కాలేజీలో ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు కొనసాగుతుంది. రొమ్ము (దీతీమ్షుర్), గర్భాశయ (జవతీజఱఎఝ్రీ) క్యాన్సర్లను ప్రాథమిక దశలోనే గుర్తించడం ద్వారా ప్రాణాపాయం నుండి తప్పించుకోవచ్చు. అనుభవజ్ఞులైన స్టార్ హాస్పిటల్ వైద్యులచే ఉచిత సంప్రదింపులు, వెల్నెస్ స్క్రీనింగ్ నిర్వహించబడును. 40 నుండి 65 ఏళ్ల లోపు వయస్సు గల మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్క్రీనింగ్ చేయించుకోవాలనుకునే వారు తమ పాత మెడికల్ రిపోర్టులు ఉంటే వెంట తీసుకురావాలి. శిబిరంలో ముందుగా వచ్చిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ఇతర వివరాల కోసం ముందస్తు రిజిస్ట్రేషన్ కోసం 94900 59175 నంబర్‌ను సంప్రదించగలరు. మహిళలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి, ఈ ఉచిత శిబిరాన్ని జయప్రదం చేయాలని ఫ్యూయెలింగ్ గ్రోత్ ఫౌండేషన్, స్టార్ హాస్పిటల్స్ బృందం కోరారు.

# ఆహ్వానం . అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు - పాల్వంచ 38వ డివిజన్

**మన మహతి న్యూస్ ప్రతినిధి పాల్వంచ:**
మార్చి 08, ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ 38వ డివిజన్ లోని టీచర్స్ కాలనీ, గట్టాయిగూడెం, ఒడ్డుగూడెం ప్రాంతాల మహిళల సమక్షంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించబడనున్నాయి.అందువలన టీచర్స్ కాలనీ,గట్టాయిగూడెం, ఒడ్డుగూడెం మరియు పరిసర ప్రాంతాల మహిళలందరూ ఈ కార్యక్రమానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాము. స్థలం: టీచర్స్ కాలనీ రోడ్, శ్రీనిధి రెసిడెన్సీ అపార్ట్‌మెంట్ సమీపంలో సమయం: సాయంత్రం 4:00 గంటల నుండి 7:30 గంటల వరకుకార్యక్రమ షెడ్యూల్: సాయంత్రం నాలుగు గంటల నుండి 6 గంటల వరకు మహిళలకు ఆటల పోటీలుప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ కేక్ కటింగ్ కలదు.మీ అందరి సహకారం కోరుతూ బత్తుల మధుచంద్,38వ డివిజన్ కార్పొరేటర్ సతీమణి బత్తుల దివ్య.




# తెలంగాణ: లొంగిపోయిన మావోయిస్టులకు రివార్డులు.. ఎన్ని రూ.లక్షలంటే??



తెలంగాణలో మావోయిస్టుల లొంగుబాటు ప్రక్రియ కొనసాగుతోంది. కీలక నేతలు ఒక్కొక్కరుగా జనజీవన స్రవంతిలో కలిసిపోతున్నారు. ఈ క్రమంలోనే శనివారం రోజున 130 మంది మావోయిస్టులు సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో లొంగిపోయారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తమ ఆయుధాలను సరెండర్ చేశారు. తాజాగా లొంగిపోయినవారితో కలిపి ఇప్పటి వరకూ తెలంగాణలో 721 మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు ప్రభుత్వం వెల్లడించింది. వారి నుంచి 266 ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణకు చెందిన ఏడుగురు మావోయిస్టులు ఇంకా అజ్ఞాతంలో ఉన్నట్లు అధికారులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో మావోయిస్టు అగ్రనేత గణపతి సహా అజ్ఞాతంలో ఉన్నవారు జనజీవన స్రవంతిలోకి రావాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. లొంగిపోయిన మావోయిస్టుల భద్రతతో పాటుగా ఆర్థిక భరోసా కల్పిస్తామని చెప్పారు.మావోయిస్టుల లొంగుబాటు అంశంలో తెలంగాణలో కీలక పరిణామం చోటుచేసుకుంది. దేశంలోనే ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఏకంగా 130 మంది మావోయిస్టులు ఒకేసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట శనివారం లొంగిపోయారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో తమ ఆయుధాలను అప్పగించారు. మరోవైపు లొంగిపోయిన మావోయిస్టులకు వారి కేడర్ ఆధారంగా ప్రభుత్వం రివార్డు అందించే సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో లొంగిపోయినవారికి ఎంతమేరకు నగదు బహుమతి లభించే అవకాశం ఉందో చూద్దాం.మరోవైపు లొంగిపోయిన మావోయిస్టులకు తెలంగాణ ప్రభుత్వం నగదు బహుమతి అందించనున్న సంగతి తెలిసిందే. జనజీవన స్రవంతిలో కలిసిన తర్వాత.. వారు జీవించేందుకు అవసరమైన ఆర్థిక సాయం అందించనుంది. తెలంగాణ ప్రభుత్వ పునరావాస విధానం ప్రకారం.. లొంగిపోయిన మావోయిస్టులకు వారి కేడర్ ఆధారంగా రివార్డు అందిస్తారు. డివిజనల్ కమిటీ సభ్యులు అయితే రూ.5 లక్షలు, ఏరియా కమిటీ సభ్యులు అయితే రూ.4 లక్షలు, మావోయిస్టు పార్టీ సభ్యులకు రూ.లక్ష నగదు బహుమతి అందిస్తారు. కేంద్ర హోంశాఖ మార్గదర్శకాల ప్రకారం ఆయుధాలతో సహా లొంగిపోయేవారికి దనపు ప్రోత్సాహకాలు మరోవైపు శనివారం రోజున లొంగిపోయిన వారిలో స్టేట్ కమిటీకి చెందిన మావోయిస్టులు ముగ్గురు ఉన్నారు, పది మంది డివిజనల్ కమిటీ సభ్యులు, 40మంది ఏరియా కమిటీ సభ్యులు ఉన్నారు. 70 మంది పార్టీ సభ్యులు ఉన్నారు. మరోవైపు ఒకేసారి ఇంత పెద్ద సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోవటం ఏ రాష్ట్రంలోనూ జరగలేదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.
గణపతి కూడా వీలైనంత త్వరగా లొంగిపోవాలని సూచించారు. లొంగిపోయిన మావోయిస్టులకు మెరుగైన పరిహారంతో పాటుగా ఆరోగ్య భద్రత, ఇంటి నిర్మాణానికి సాయం అందిస్తామన్నారు.నగదు బహుమతిపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని.. చట్టపరంగా ఎత్తివేసేందుకు అవకాశం ఉన్న కేసులను ఎత్తివేస్తామని రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు.

# తెలంగాణలో రికార్డు స్థాయి ఎండలు.. రెండ్రోజులు మరింత తీవ్రత, ఐఎండీ హెచ్చరిక

తెలంగాణలో భానుడు నిప్పుల వర్షం కురిపిస్తున్నాడు. వేసవి ప్రారంభంలోనే తన ప్రతాపం చూపిస్తున్నాడు. ఉదయం 8 దాటిందంటే చాలు కాలు బయటపెట్టాలంటే భయపడాల్సిన పరిస్థితి. ఉదయం 10 తర్వాత రోడ్లు పూర్తి నిర్మానుష్యంగా మారుతున్నాయి. తీవ్ర ఎండలు, ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోతున్నారు. రాష్ట్రంలో శుక్రవారం (మార్చి 6) పలు జిల్లాల్లో ఎండ తీవ్రత ఒక్కసారిగా పెరిగింది. భద్రాచలం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అయితే 40 డిగ్రీల సెల్సియస్ నమోదైంది. భద్రాచలంలో సాధారణంగా 36.3 డిగ్రీలు నమోదు కావాల్సి ఉండగా.. 3.7 డిగ్రీలు పెరిగింది. ఇక మహబూబ్‌నగర్‌లో 36.6 డిగ్రీలకు 3.4 డిగ్రీలు పెరిగింది. ఆదిలాబాద్‌లో 35.5 డిగ్రీల సెల్సియస్‌కు 3.3, ఖమ్మంలో



34.6 డిగ్రీల సెల్సియస్‌కు 4 డిగ్రీలు అధికంగా నమోదైంది.రాష్ట్రంలో నేడు రేపు, (శని, ఆదివారాల్లో) కొన్ని జిల్లాల్లో సాధారణం కన్నా రెండుమూడు డిగ్రీలు అధికంగా ఎండలు నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ముఖ్యంగా నల్గొండ, సూర్యాపేట, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, ములుగు జిల్లాల్లో భానుడి ప్రతాపం ఎక్కువగా ఉంటుందని ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. మిగిలిన 27 జిల్లాలకు అధికారులు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. మంచిర్యాల, కుమురం భీం ఆసిఫాబాద్, జగిత్యాల, మహబూబాబాద్, జోగులాంబ గద్వాల, వనపర్తి జిల్లాల్లో 39.5 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే ఛాన్స్ ఉందని చెప్పారు.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com